# బాధిత కుటుంబానికి పరామర్శ


చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మర్రి జనార్దన్‌రెడ్డి

తిమ్మాజిపేట/తాడూరు, మే 23 : మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకుడు మల్లేశ్ యాదవ్ తండ్రి రాములు ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి శుక్రవారం ఇప్పలపల్లికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే తాడూరు మండలంలోని తుమ్మలసూగురు గ్రామంలో ఇటీవల సాయిలు ఆకస్మాత్తుగా మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట మండలాధ్యక్షుడు జోగు ప్రదీప్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్, హర్యనాయక్, సైఫోద్దీన్, శ్యాంయాదవ్, శివరాంరెడ్డి ఉన్నారు.

# మహానుభావుల త్యాగాలను మరవద్దు

- మంత్రి జూపల్లి కృష్ణారావు


ర్యాలీలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు

పెద్దకొత్తపల్లి, మే 23 : దేశం కోసం త్యాగం చేసిన మహానుభావులను ఎప్పుడు మరిచిపోవద్దని మం త్రి జూపల్లి కృష్ణారావు సూచించా రు. శుక్రవారం మండల పరిధిలో జ రిగిన జై బాపు– జైభీమ్ –జై సంవిదాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కల్వకోలు గ్రామం నుంచి జాతీయ రహదారి వెంట చెన్నపురావుపల్లి గ్రామం వరకు పాదయాత్ర చేశారు. కల్వకోలు గ్రామంలో మహాత్మాగాంధీజీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి అలాగే చెన్నపురావుపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి జూపల్లి నీళ్లతో శుభ్రం చేసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్, నాయకులు కృష్ణయ్య, శ్రీనివాస్ యాదవ్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# బోధనాపద్ధతులను నవీకరించుకోవాలి

- ఎమ్మెల్యే వంశీకృష్ణ


కరపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

అమ్రాబాద్, మే 23 : ఉపాధ్యాయులు తమ బోధనాపద్ధతులను సమకాలీన పరిజ్ఞానం ద్వారా నవీకరించుకోవాలని ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యా విధానంలో మా ర్పులు వేగంగా జరుగుతున్నాయన్నారు. అందుకు అనుగణంగా ఉపాధాయయులు తమ బోధనా పద్ధతులను నవీకరించుకోవాలని విద్యార్థుల అభ్యాసంలో నూతన మార్గదర్శకాలను అనుసరించేందుకు ఉపాధ్యాయుల నైపుణ్యాభివృద్ధికి శిక్షణ కార్యక్రమాలు ఎంతో కీలకమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి భవిష్యత్తును మార్చుకోండి అనే కార్యక్రమ కరపత్రాలను ఉపాధ్యాయులతో కలిసి విడుదల చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో పీఎం జన్మన్ స్కీంలో భాగంగా రూ.2.30కోట్లతో వసతి గృహం సముదాయం, అదనపు గదుల నిర్మాణం, గ్రంథాలయ నిర్మాణానికి శంకుస్థాపనలు చేసి వాటికి సంబంధించిన ప్రొసిడింగ్స్‌ను పాఠశాల హెచ్‌ఎం బాలకిషన్‌కు అందజేశారు. అదేవిధంగా పదర మండలం వంకేశ్వరం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అదనపు గదుల కోసం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ప్రాథమిక ఉపాధ్యాయుల బృందం, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసికోల్లాసం : ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి


బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే

ఊర్కొండ, మే 23 : మండల కేంద్రంలో గ్రామానికి చెందిన యువకులు ఏర్పాటు చేసిన జిల్లా క్రికెట్ టోర్నీ శుక్రవారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి శుక్రవారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి హాజరై పోటీలో గెలిచిన జట్లకు బహుమతులను అందించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక మానసికోల్లాసాలతోపాటు సత్సంబంధాలు బలపడతాయన్నారు. కార్యక్రమంలో నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడి అరెస్టు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ

నాగర్‌కర్నూల్, మే 23: నాగర్‌కర్నూల్ మున్సిపల్ పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామానికి చెంది న కావలి శాంతమ్మ(56) గత ఫి బ్రవరి 12వ తేదీన అత్యాచారానికి గురై అనుమానాస్పదంగా మృతి చెందగా, కేసు నమోదు చే సిన పోలీసులు నిందితుడిని అరె స్టు చేశారు. నిందితుడు తాడూరు మండ లం పాపగల్ గ్రామానికి చెందిన గోవిందు రాములుగా గుర్తించారు. 2నెలలుగా పరారీలో ఉన్న నిందితుడు గురువారం తిమ్మాజిపేట మండలం నేరళ్లపల్లిలో ఉన్నాడని స మాచారం తెలుసుకొని అరెస్టు చేసి విచారించగా నేరాన్ని అంగీకరించాడని సీఐ కనకయ్య తెలిపారు. పదేళ్ల కిందట భార్య మృ తి చెందడంతో నాగర్‌కర్నూల్‌లో చెత్త, ప్లా స్టిక్ వస్తువులు సేకరించి విక్రయించిన డ బ్బులతో మద్యం తాగుతూ తిరుగుతుండేవాడన్నారు. జిల్లా కేంద్రంలోని మద్యం దు కాణం ఎదుట శాంతమ్మను గుర్తించి జిల్లా దవాఖాన వెనకభాగం వైపు తీసుకెళ్లి అత్యాచారం చేసి హత్యచేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

## అందుబాటులో ఉండాలి

తిమ్మాజిపేట, మే 23 : వర్షకాలంలో పశువులకు వివిధ రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉందని పశువైద్య అధికారులు అప్రమత్తంగా ఉండి రైతులకు అందుబాటులో ఉండాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ జ్ఞానశేఖర్ ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పశువైద్య కేంద్రాన్ని, మరికల్ సబ్ సెంటర్‌ను ఆయన తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మిగిలిపోయిన పశువులకు టీకాలు వేయాలన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి ఉన్నారు.

# కేఎల్‌ఐ ప్రధాన కాల్వపై వంతెన నిర్మించాలి


ఈఈ మురళికి వినతిపత్రం అందజేస్తున్న రైతులు

తాడూరు, మే 23 : మండలంలోని భలాన్‌పల్లి గ్రామ రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కేఎల్‌ఐ ప్రధాన కాల్వపై వంతెన నిర్మించి రాకపోకలను పునరుద్ధరించాలని గ్రామ రైతులు శుక్రవారం ఇరిగేషన్ ఈఈ మురళికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి సంబంధించిన వ్యవసాయ భూములు భలాన్‌పల్లి గ్రామ శివారులో సుమారు 150ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నది. భలాన్‌పల్లి, నేరేళ్లపల్లి మధ్య కేఎల్‌ఐపై బ్రిడ్జి నిర్మించాలని రైతులు కోరారు. కార్యక్రమంలో జైపాల్‌రెడ్డి, శ్రీను, దశరథం, అశు, పర్వతాలు ఉన్నారు.

# రైతుల సమస్యలను పరిష్కరించాలి

- కలెక్టర్ సంతోష్


కొనుగోలు కేంద్రంలో తేమశాతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, మే 23 : రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సంతోష్ తెలిపారు. శుక్రవారం ఆయన తెలకపల్లి మండలం చిన్నముద్దునూరులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షణ చేసి తేమ శాతం, వచ్చిన ధాన్యాన్ని వేగంగా కొనుగోలు జరపడం ట్యాగ్ చేసిన మిల్లులకు తరలిస్తున్న తీరును నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వసతులను, ప్రమాణాలను పరిశీలించిన కలెక్టర్, రైతులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలులో గణనీయమైన వృద్ధి దిశగా ముందుకు పోతున్నట్లు చెప్పారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని ధాన్యాన్ని తరలించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. వాతావరణ పరిస్థితుల నుంచి ధాన్యాన్ని రక్షించేందుకు ప్రతి కొనుగోలు కేంద్రంలో సరిపడే టార్పాలిన్లు అందుబాటులో ఉండాలని సూచించారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయానికి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణాన్ని శుక్రవారం కలెక్టర్ సంతోష్ పరిశీలించారు. మండల కేంద్రంలో నిర్మితమవుతున్న మోడల్ హౌస్‌ను సందర్శించి, నిర్మాణ నాణ్యతను పరిశీలించి అందుబాటులో ఉన్న వసతులను మెరుగుపరచాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. గదులను పరిశీలించి, డిజిటల్ గ్రంథాలయ ఏర్పాటు గురించి అధికారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు పలు రికార్డులను పరిశీలించారు. అలాగే తూడుకుర్తి గ్రామంలో ప్రభుత్వం నిర్మించతలపెట్టనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి సర్వే నెంబర్ 816లోని ప్రభుత్వ భూములకు సంబంధించిన స్థలాన్ని శుక్రవారం కలెక్టర్ సంతోష్ పరిశీలించారు. విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చేందుకు అత్యున్నత ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని మెరుగైన వసతుల కల్పనకు అవసరమైన అదనపు భూములను కూడా గుర్తించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే యువతకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ప్రయోజనాలు అందించాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో అదనపు కలెక్టర్ దేవసహాయం, బీసీ, ఎస్సీ, మైనార్టీ, ట్రైబల్ కార్పొరేషన్ అధికారులతో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో తాసీల్దార్ జకీర్‌అలీ, ఎంపీడీవో కోటేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్ నరేశ్, లైబ్రేరియన్ పరమేశ్వరి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పది

- ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి

తిమ్మాజిపేట, మే 23 : సమాజంలో ఉపాధ్యాయులకు గౌరవప్రదమైన స్థానం ఉందని, సమాజాన్ని తీర్చిదిద్దడంలో వాళ్ల పాత్ర కీలకమైనదని ఎమ్మెల్సీ కూచుకూళ్ల దామోదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, నైతిక విలువలు కూడిన రాబోయే తరాన్ని తీర్చిదిద్దాలన్నారు. నేడు ఉపాధ్యాయులు కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని అధికమించడంతో తాను ఎప్పుడు ఉపాధ్యాయుల పక్షాన ఉంటానన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి, మెరుగైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో లక్ష్మిదేవి, ఎంఈవో సత్యనారాయణ శెట్టి, ఆర్పీలు జైపాల్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరగబడ్డ బోర్డు

- పట్టించుకోని అధికారులు



తిరగబడిన రోడ్లు భవనాల శాఖ కార్యాలయ బోర్డు

కొల్లాపూర్ రూరల్, మే 23 : మండల కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం పక్కన ఉన్న రోడ్లు భవనాల శాఖ కార్యాలయ బోర్డు తిరగబడింది. బోర్డు తిరగబడి చాలా రోజులైన కూడా ఆ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పేరుకే రోడ్లు భవనాల కార్యాలయం కాని ఎప్పుడు తలుపులు తీసింది లేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో వర్షాలకు ఆర్అండ్‌బీ రోడ్లు దెబ్బ తిన్న కూడా అధికారుల పర్యవేక్షణ కరువైందన్నారు. రోడ్ల సమస్యలపై అధికారులకు ఫిర్యాదు చేయాలని కార్యాలయానికి వెళ్లే ఎప్పుడు ఆ కార్యాలయం తలుపులు మూత పడి ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్లు భవనాల బోర్డు తిరగబడిన విషయంపై ఆ శాఖ అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోని, కార్యాలయం తెరిచి ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## భాషా సంస్కృతులను ప్రతిబింబించేలా బోధించాలి

- రాష్ట్ర స్థాయి రీసోర్స్ పర్సన్ అనురాధ


మాట్లాడుతున్న రాష్ట్రస్థాయి రీసోర్స్ పర్సన్ అనురాధ

నాగర్‌కర్నూల్, మే 23 : తరగతి గదిలో విద్యార్థులకు భాషా సంస్కృతులను ప్రతిబింబించేలా ఉపాధ్యాయుల బోధనలు ఉండాలని రాష్ట్రస్థాయి రీసోర్స్ పర్సన్ అనురాధ అన్నారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న తెలుగు, హిందీ భాషా పండితుల శిక్షణా తరగతులను ఆమె సందర్శించి శిక్షణకు హాజరైన భాషా పండితులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థుల సాంస్కృతిక, భాషా నేపథ్యాలను గౌరవించి బోధనను వారికి అర్థమయ్యేలా ఆసక్తికరమైన రీతిలో భాషాపండితుల బోధన ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆర్పీలు నాగేశ్వర్‌రావు, సలీమ్‌యాకూబ్‌లఅలీ షఫీ, జ్ఞానేశ్వర్, బాలయ్య, శ్రీనివాసులుగౌడ్, వెంకటస్వామిగౌడ్, భాషా పండితుల అధ్యక్షుడు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

# లీగ్ మ్యాచ్‌లో నాగర్‌కర్నూల్ జట్టు విజయం

నాగర్‌కర్నూల్ రూరల్, మే 23 : హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల క్రికెట్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంట్రా డిస్ట్రిక్ట్ 2డే లీగ్ మ్యాచ్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా జట్టు, జడ్చర్ల జట్టుపై 46 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. జడ్చర్ల మినీ స్టేడియంలో జరిగిన అండర్–23 క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా శుక్రవారం నాగర్‌కర్నూల్, జడ్చర్ల జట్ల మధ్య లీగ్ మ్యాచ్ జరిగింది. నాగర్‌కర్నూల్ జట్టు 44.3 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి, 293 పరుగులు చేసింది. జడ్చర్ల 48.1 ఓవర్లలో 247 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో నాగర్‌కర్నూల్ జట్టుకు 46 పరుగుల ఆధిక్యం లభించింది. నాగర్ కర్నూల్ జట్టులో కెప్టెన్ నిరంజన్ 126 బంతులలో 188 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. బౌలింగ్‌లో రాఖీ మూడు, గగన్, జశ్వంత్, రాంచరణ్ రెండు చొప్పున వికెట్లు తీసి, విజయంలో కీలక పాత్ర వహించారు. జడ్చర్ల జట్టులో అక్షయ్ 85 బంతులలో 83 పరుగులు సాధించి ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలను బాదేపల్లి పెద్దగుట్ట శ్రీరంగనాయక స్వామి ఆలయ అధ్యక్షుడు కాల్వ రాధిక రామిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో క్రికెట్ కోచులు మన్నన్, సతీశ్, మహేశ్‌బాబు, ముజీబ్ యువకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు కృషి చేయాలి

- డీఈవో రమేశ్‌కుమార్

నాగర్‌కర్నూల్ రూరల్, మే 23 : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రమేశ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు కొనసాగుతున్న వృత్యాంతర శిక్షణ కార్యక్రమాన్ని డీఈవో సందర్శించి మాట్లాడారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గదిలో వినియోగించి ప్రభుత్వ పాఠశాలల విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కోర్స్ డైరెక్టర్ శోభరాణి పాల్గొన్నారు.

## అవగాహన కల్పించాలి

కల్వకుర్తి రూరల్, మే 23 : గ్రామీణ ప్రాంత ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి సీజనల్ వ్యాధులు సోకకుండా తగ్గిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రోగ్రాం అధికారి రాజశేఖర్ సూచించారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని టీఎన్జీవో భవనంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో భీమానాయక్ ఆధ్వర్యంలో ఆయా మండలాల పీహెచ్‌సీలో వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. దవాఖానకు వచ్చే బాలింతలు, గర్భిణులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## నైపుణ్యాలు సాధించాలి

బిజినేపల్లి, మే 23 : విద్యార్థుల్లో మౌలిక భాషా గణిత నైపుణ్యాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు చూడాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫోద్దీన్ అన్నారు. శుక్రవారం మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఉపాధ్యాయ వృత్యాంత శిక్షణ కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. శిక్షణను ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట ఇన్‌చార్జి ఎంఈవో రఘునందన్‌శర్మ, శివకుమార్, ప్రభాకర్, సుబ్బయ్య, నజీమాఫర్వీన్, రవీందర్‌గౌడ్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## ఆర్డీవోకు వినతి


ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందజేస్తున్న గ్రామస్తులు

పెంట్లవెల్లి, మే 23 : భూమిలేని దళితులను గుర్తించి భూ పట్టాలు ఇవ్వాలని జటప్రోల్ గ్రామానికి చెందిన దళితులు శుక్రవారం పెంట్లవెల్లి రెవెన్యూ కార్యాలయంలో కొల్లాపూర్ ఆర్డీవో బన్సిలాల్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలం తిరుగుజలాలతో పాత జటప్రోల్ గ్రామంలో తమ భూములతోపాటు సర్వం కోల్పోయామన్నారు. నాటి ప్రభుత్వం అరకొర పరిహారంతో చేతులు దులుపుకున్నదని పలువురు బాధితులు ఆర్డీవో ఎదుట తమ ఆవేదన వెలబుచ్చారు. కాసులో ఉన్న భూమి లేని దళితులకు భూ భారతిలో పట్టాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో తాసీల్దార్ విజయసింహ, దళితులు ఉన్నారు.

## ప్రభుత్వ దవాఖానలో ఫార్మసీ ఆఫీసర్ల సంబురాలు


కేక్‌కట్ చేస్తున్న అధికారులు

నాగర్‌కర్నూల్, మే 23: ఫార్మాసిస్టులను ఫార్మసీ అధికారులుగా గుర్తిస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడంపై నాగర్‌కర్నూల్‌లోని ప్రభుత్వ జనరల్ దవాఖానలో ప్రభుత్వ ఫార్మసీ ఆఫీసర్ల ఆధ్వర్యంలో శుక్రవారం సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ రచ్చ రఘు సమక్షంలో కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో ఆర్‌ఎంవో రవిశంకర్, డాక్టర్లు హనుమంతరావు, డాక్టర్ అజీమ్, డాక్టర్ ప్ర శాంత్, జిల్లా ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేశ్‌కుమార్, ప్రభుత్వ జనరల్ దవాఖాన సీనియర్ ఫార్మసీ అధికారి రాణి, జిల్లా వాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ వెంకటేశ్, ఫార్మసీ ఆఫీసర్స్ శివరాణి, సుశీల, గోవర్ధన్ పాల్గొన్నారు.

# మహిళల భద్రతే ప్రధాన లక్ష్యం

తాడూరు, మే 23 : మహిళల భద్రతే ప్రధాన లక్ష్యమని నాగర్‌కర్నూల్ షీటీమ్ జిల్లా ఇన్‌చార్జి విజయలక్ష్మి అన్నారు. తాడూరు మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన టీచర్స్ ట్రైనింగ్‌లో షీటీం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి సెలవులు, పిల్లల ఇంటి వద్ద ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఎవరైనా అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, లైంగిక దాడికి పాల్పడిన అట్టివారిపై 8712657676 నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, షీటీం మెంబరు వెంకటయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చెత్తను తొలగించిన మున్సిపల్ సిబ్బంది


జేసీబీతో చెత్తను తొలగిస్తున్న సిబ్బంది

కల్వకుర్తి, మే 23 : కల్వకుర్తి పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ పక్కన 19వ వారు వార్డులోకి వెళ్లే దారిలో పేరుకుపోయిన చెత్త కుప్పను శుక్రవారం మున్సిపల్ సిబ్బంది తొలగించారు. చెత్తకుండిలా రోడ్డు అనే శీర్షికన నమస్తే తెలంగాణలో వచ్చిన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. ఉదయాన్నే జేసీబీ సహాయంతో గోడ పక్కన ఉన్న చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు.

## ప్రజలకు సేవలందిస్తా..

అచ్చంపేటటౌన్, మే 23 : ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని, ప్రజలు సహకరించాలని శుక్రవారం నూతనంగా విధులు చేపట్టిన తాసీల్దార్ సైదులు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటకు తాసీల్దార్‌గా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇక్కడ పనిచేసిన తాసీల్దార్ చంద్రశేఖర్ సూర్యపేట జిల్లాకు బదిలీ అయ్యారు.

## పెద్దకొత్తపల్లి తాసీల్దార్‌గా శ్రీనివాసులు

పెద్దకొత్తపల్లి, మే 23 : పెద్దకొత్తపల్లి మండల నూతన తాసీల్దార్‌గా శుక్రవారం శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ గతంలో తాసీల్దార్‌గా పని చేసిన జేకే మోహన్ వనపర్తి జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఎన్నికల ముందు నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి నల్లగోండ జిల్లాకు బదిలీపై వెళ్లిన శ్రీనివాసులు ప్రస్తుతం పెద్దకొత్తపల్లి మండల తాసీల్దార్‌గా వచ్చారు.

## విద్యార్థులకు నగదు పురస్కారాలు

కల్వకుర్తి, మే 23 : పదో తరగతి, ఇంటర్ మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు వాసవీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నగదు పురస్కారాలు అందజేశారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని కన్యకా పరమేశ్వరీ ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ.5వేలు, ద్వితీయ ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ.3వేలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ ఫౌండర్ రమేశ్‌బాబు, ఆర్యవైశ్య సంఘం నాయకులు కిరణ్‌ప్రసాద్, శేఖర్, మనోహర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గురైతే సమాచారం ఇవ్వాలి

బిజినేపల్లి, మే 23 : రాబోయే వర్షాకాలంలో ఎక్కడైనా పిడుగుపాటుకు జీవాలు మృతి చెందితే తమకు సమాచారం ఇవ్వాలని జిల్లా ఇన్‌చార్జి వెటర్నరీ అధికారి జ్ఞానశేఖర్ అన్నారు. శుక్రవారం మండలంలోని వట్టెం, బిజినేపల్లి గ్రామాల్లోని పశువైద్య కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృత్యువాతపడిన జీవాలకు నష్టపరిహారం అందేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ జీవిత, జ్యోతి, రుక్సానాబేగం, పర్వతాలు ఉన్నారు.

## మహిళ అదృశ్యం

కల్వకుర్తిరూరల్, మే 23 : తెల్కపల్లి మండలం దాసుపల్లి గ్రామానికి చెందిన రేణమ్మ కల్వకుర్తి పట్టణంలో అదృశ్యమైనట్లు కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి శుక్రవారం తెలిపారు. గురువారం లింగారపు రేణమ్మ కుమారుడితో కలిసి హైదరాబాద్ నుంచి తెల్కపల్లి వెళ్తుండగా కల్వకుర్తిలో దిగింది. కుమారుడు బాత్‌రూంకు వెళ్లి తిరిగి బస్సు వెళ్లే సమయానికి రేణమ్మ బస్సు ఎక్కకుండా వెళ్లిపోయింది. ఆమె కుమారుడు కిశోర్ కల్వకుర్తి పట్టణంలో ఎంత వెతికినా ప్రయోజనం లేకపోవడంతో శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## రాజకీయ దురుద్దేశ్యంతోనే కేసీఆర్‌కు నోటీసులు

వంగూరు, మే 23 : కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ దురుద్దేశ్యంతోనే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులకు కాళేశ్వరం పేరుతో నోటీసులిచ్చారని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. లక్షల ఎకరాలకు సాగులోకి తీసుకొచ్చి ప్రపంచంలోనే అతి పెద్ద ఎత్తిపోతల పథకమైన కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందనే నేపంతో ప్రభుత్వం ఓ కమిషన్ వేసి అందులో ఏమి లేక పోయే సరికి కమిషన్ గడువును పెంచుతూ చివరికి నోటీసుల వరకు తీసుకొచ్చారని ఆయన ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కింద లక్షల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేసుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి రుచించడం లేదన్నారు. దీంతో ఎలాగైనా మాజీ సీఎం కేసీఆర్‌ను బదలాం చేద్దామనే ఉద్దేశ్యంతో కమిషన్ ఇచ్చిన నోటీసులు కాంగ్రెస్ నోటీసులుగానే మేధావులు, ప్రజలు గుర్తిస్తున్నారని పేర్కొన్నారు.


## నిర్లక్ష్యం తగదు

కొల్లాపూర్, మే 23 : వరి ధాన్యం కొనుగోలు విషయంలో నిర్లక్ష్యం తగదని రైతు సంఘం మండల కార్యదర్శి బాలపీరు అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని స్థానికి విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, వెంటనే వరి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

## రైస్‌మిల్లులో ఆర్‌ఐ తనిఖీ

ఉప్పునుంతల, మే 23 : మండలంలోని ఉప్పరిపల్లిలో ఉన్న రైస్‌మిల్లును శుక్రవారం ఆర్‌ఐ సుజాత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు లు తెచ్చిన వరి ధాన్యాన్ని త్వరితగతిన అన్‌లోడ్ చేసుకోవాలని మిల్లు యజమానికి సూచించారు. వర్షాకాలం దృష్ట్యా ధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# ఇంగ్లిష్ బోధించేలా కృషి చేయాలి


మాట్లాడుతున్న నెహ్రూప్రసాద్

లింగాల, మే 23 : ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లిష్ బోధన జరిగేలా ఉపాధ్యాయు లు కృషి చేయాలని జిల్లా రిసోర్స్ పర్సన్ నెహ్రూప్రసాద్ అన్నారు. శుక్రవారం ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న మండల స్థాయి శిక్షణ తరగతులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాలుగో రోజు నిర్వహించిన శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల బోధన కొనసాగుతుందన్నారు. బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈవో బషీర్‌అహ్మద్, ఆర్పీలు బాలాంజనేయులు, సౌజన్య, ఆజాజ్, వెంకటేశ్వర్లు, జ్యోతి పాల్గొన్నారు.

## టీ స్టాల్‌లో చోరీ

తిమ్మాజిపేట, మే 23 : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న ఓ టీస్టాల్‌లో గురువారం రాత్రి చోరీ జరిగింది. ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి కథనం మేరకు రాజస్థాన్‌కు చెందిన రాంలాల్ కొన్ని సంవత్సరాలుగా టీస్టాల్‌ను నడుపుతున్నాడు. రోజూ మాదిరిగానే గురువారం రాత్రి టీస్టాల్‌కు తాళం వేసి, ఇంటికెళ్లి తిరిగి శుక్రవారం ఉదయం టీస్టాల్ వద్దకు రాగా, తాళం విరగ్గొట్టి కనిపించడం, అందులో ఉన్న రూ.5వేల విలువైన సిగరేట్లు చోరీ జరిగినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.